క్లుప్తంగా

షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నిక

నాగోలు: నాగోలు డివిజన్ జైపురి కాలనీలోని షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ కొలను వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొరివి జంగయ్య గుప్తా, కోశాధికారి రావుల రంజిత్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బద్దం మోహన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి గుండా సోమయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడు గుణగంటి రాముల గౌడ్ ఎన్నికయ్యారు.

వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డి బదిలీ



హస్తినాపురం: వనస్థలిపురం డివిజన్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న కె.పురుషోత్తంరెడ్డి బదిలీ అయ్యారు. వనస్థలిపురం నుంచి పటాన్‌చెరువుకు బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పురుషోత్తంరెడ్డి వనస్థలిపురం ఏసీపీగా రెండేళ్లకు పైగా సమవర్థవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. కాగా, ఈయన స్థానంలో వనస్థలిపురం డివిజన్‌కు ఇంకా ఎవరినీ బదిలీ చేయలేదు.

'ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం'

వనస్థలిపురం: బీసీ కులాల చేతివృత్తులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. లక్ష ఆర్థిక సహాయం కోసం సుమారు 5.30 లక్షల దరఖాస్తులు వస్తే ఒక్కొక్క నియోజకవర్గానికి 300 మందిని మాత్రమే ఎంపిక చేయడం దురదృష్టకరమన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీ కుల గణన చేయకుండా బీసీ డిక్లరేషన్ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు రూ. లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు. బీసీలకు 70 అసెంబ్లీ స్థానాలు, బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని పేర్కొన్నారు.

కాలనీల్లోకి ఓవర్ లోడ్ లారీలను నిషేధించాలి

హస్తినాపురం: హస్తినాపురం సాగర్ రహదారి పరిసర ప్రాంతాల్లోని కాలనీల్లో ఉన్న రోడ్లన్నీ కుంగిపోవడానికి కారణమైన ఓవర్‌లోడ్ లారీలను కాలనీల్లోకి రాకుండా పూర్తిగా నిషేధించాలని సెంటర్ ఫర్ సోషియో కల్చర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ సీఈఓ సన్ని హెరాక్లియస్ డిమాండ్ చేశారు. హస్తినాపురంలోని తెలంగాణ చౌరస్తాలో 60 టన్నుల ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీ ఆదివారం అకస్మాత్తుగా రిపేరు వచ్చి నిలిచిపోయిందని, ఇలాంటి లారీలు కాలనీల్లోకి రావడంతోనే రోడ్లన్నీ కుంగిపోతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి వాటిని కాలనీల్లోకి రాకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీఎం సహాయ నిధితో పేదలకు ఎంతో లబ్ధి

నాగోలు: ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నదని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. కొత్తపేట చెందిన శ్రీనివాస్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకొనేందుకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం ఇప్పించాలని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ దయానంద్ గుప్తాను కలిసి వేడుకున్నారు. వారితో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించగా రూ. 60 వేల చెక్కు మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా లబ్ధిదారుడు శ్రీనివాస్‌కు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బొగ్గారపు శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి డీఐగా నాగయ్య బాధ్యతల స్వీకరణ



చైతన్యపురి: చైతన్యపురి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా నాగయ్య బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్‌కు చెందిన నాగయ్య జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన నాగయ్యను చైతన్యపురి డీఐగా నియమిస్తూ రాచకొండ సీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కాగా, ఆదివారం సాయంత్రం డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా 75, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 90, కాకర 38, బీర 33, క్యాలీఫ్లవర్ 25, క్యాబేజీ 16, క్యారెట్ 45, దొండ 18, ఆలు 21, ఉల్లి 22, గోకర 28, దోస 25, సొర 13, పొట్ల 13, అరటి 11, చిక్కుడు 65, అర్వి 40, మునగ 48, చిలగడదుంప 45, బీట్‌రూట్ 31, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 100, కాప్సికమ్ 85. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

పోతరాజుల విన్యాసాలు.. శివసత్తుల నృత్యాలు



చంపాపేట దుర్గాభవానీ నగర్‌లో అమ్మవారికి బోనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు



బోనమెత్తుకున్న ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి

వాడవాడలా వైభవంగా బోనాలు

ఎల్బీనగర్/మలక్‌పేట జోన్ బృందం: ఆషాఢ బోనాల ఉత్సవాన్ని అత్యంత వైభంగా జరుపుకున్నారు. ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం ఆలయాల వద్ద క్యూ కట్టారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిన బోనాలు పెట్టుకొని బ్యాండ్ మేళాల నడుమ ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. వేడుకల్లో శివసత్తుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

- ఆర్‌కే పురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పూజల్లో పాల్గొని ప్రజలందరికీ మేలు జరుగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా , రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, బీఆర్ఎస్ నేత మురుకుంట్ల అరవింద్ శర్మ, పెండ్యాల నగేష్, సాజిద్ పాల్గొన్నారు. గడ్డి అన్నారం పోచమ్మ ఆలయంలో జరిగిన వేడుకలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు.
- ఎబీనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగొని రామ్మోహన్‌గౌడ్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, చింతల అరుణ సురేందర్ యాదవ్, వంగ మధుసూదన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఆర్‌కే పురం డివిజన్ ఖిల్లా మైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఖిల్లా మైసమ్మదేవాలయం వద్ద మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తదితరులు



శ్రీపురం కాలనీ నల్లపోచమ్మ గుడిలో బోనాలు సమర్పిస్తున్న మహిళలు



ఆర్‌కేపురంలో ... యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి



బీఎన్‌రెడ్డి నగర్‌లో ... పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



బీఎన్‌రెడ్డి నగర్‌లో.. కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి



మన్సూరాబాద్ పోచమ్మ ఆలయంలో బోనాలతో భక్తులు



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ నేత అందెల శ్రీరాములు, కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు



మోహన్‌నగర్‌లో.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



కొత్తపేట డివిజన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ తదితరులు



బోనాల ఉత్సవాల్లో డప్పు వాయిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్



ఉత్సవాల్లో కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్



అమ్మవారికి బోనాలు సమర్పించడానికి వెళ్తున్న యువతి



కర్మన్‌ఘాట్‌లో.. బోనాల ఉత్సవాల్లో బాలాపూర్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు



చంపాపేట ఈదమ్మ అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగొని రామ్మోహన్‌గౌడ్



మన్సూరాబాద్ పోచమ్మ గుడిలో.. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూజలు



శుభోదయకాలనీలో.. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



గడ్డిఅన్నారంలో మంత్రి తలసానిని సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి



సాయినగర్‌లో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు దండెం రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు



భూపేశ్‌గుప్తానగర్‌లో.. జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



పెద్దతోటలోని వాగామ్రి మాతకు పూజలు చేసిన ఆలయ చైర్మన్ అశోక్



ఓల్డ్‌మలక్‌పేటలో చీకోటి ప్రవీణ్‌ను సన్మానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు



మాదన్నపేటలో .. బీజేపీ నాయకుడు సహదేవ్‌యాదవ్ తదితరులు



కర్మన్‌ఘాట్‌లో పోచమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి

శాకంబరి అలంకరణలో ప్రత్యంగిరా దేవి



ఆలయంలో ప్రత్యేక అలంకరణలో రాధా కృష్ణువిగ్రహాలు



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం శాకంబరి సేవ కనుల పండువగా నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అలకరించిన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజల్లో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ ఆయాచితం శ్రీధర్, బీఆర్ఎస్ మహేశ్వరం సెక్రటరీ అరవింద్ శర్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.వారికి ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ సువర్ణలత దంపతులు ప్రసాదం అందజేశారు. ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడం వల్ల దాదాపు పది వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని సెక్రెటరీ తెలిపా రు. కార్యక్రమంలో విఠల్ శర్మ, సాయి కుమార్ శర్మ, అరుణ ,హేమ, హేమ ంత్ శర్మ, గోపాలకృష్ణశర్మ, శ్యామ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శరీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: క్రీడలు శరీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాగోలు డివిజన్ బండ్లగూడలోని వి-స్పోర్ట్స్‌లో ఆదివారం ఇంట్రా బ్యాట్మింటన్ టోర్నమెంట్- 2023ను నిర్వహించారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటిస్థానంలో నిలిచిన గోపి, వేద వ్యాస్, 2వ స్థానంలో నిలిచిన అనిల్ కుమార్, వికాస్, 3వ స్థానంలో నిలిచిన భువన్, యశ్వంత్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, రవి, శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

లలితానగర్ కాలనీ నూతన కమిటీ ఏర్పాటు

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ లలితానగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటైందని ఎన్నికల కమిటీ సభ్యులు వీరేశం, చెన్నకృష్ణ, వసతంత మనోహర్ ఆదివారం సాయంత్రం ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా మార్గం రమేష్, ప్రధాన కార్యదర్శిగా వక్కలంక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా వసంతమనోహర్, గోవర్ధన్, సంయుక్త కార్యదర్శిగా ఎస్ఆర్ శ్రీనివాస్, కోశాధికారిగా నరసింహమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శిగా సత్యనారాయణ, సలహాదారుగా సూరిశెట్టి వీరేశం, ముచ్చర్ల చెన్నకృష్ణ, ఎంవీ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చెస్ టోర్నీ విజేత సహర్ష



సాక్షి, హైదరాబాద్: బొల్లం సంపత్ (బీఎస్) చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ టోర్నీలో ఓపెన్ విభాగంలో చల్లా సహర్ష విజేతగా నిలిచాడు. విశ్వజిత్ సాయి బొల్లం రెండో స్థానంలో, రోహన్ కుమార్ మూడో స్థానంలో నిలిచారు. వివిధ విభాగాల విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.

అండర్-9 బాలికలు: 1. రియా ఠాకూర్. బాలురు: 1. ఇషాన్ కంది 2. అగస్త్య రామ్ గూడ 3. ఆరుష్ రెడ్డి. అండర్-11 బాలికలు: 1. శ్రీష కంది. బాలురు: 1. నందాల్య కేతన్ రెడ్డి, 2. పల్లగాని రిషి, 3. వి.శ్రీవత్సవ్. అండర్-13 బాలికలు: 1. అనన్య నరేన్ బొంగరాల, 2. పయ్యావుల లహరి, 3. పల్లగాని లాస్య. బాలురు: 1. భవనం నితిక్ రెడ్డి, 2. దినేశ్ సాయి, 3. కంది సంతోష్ సాయి కార్తీక్.

అక్రమంగా మద్యం విక్రయం

వేర్వేరు ప్రాంతాల్లో 8 మంది అరెస్ట్

నాగోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బోనాల సందర్భంగా ఎల్బీనగర్ పరిధిలోని మద్యం షాపులను మూసి వేశారు. దీన్ని ఆసరా చేసుకున్న నాగోలు డివిజన్ జైపురికాలనీ నివాసి తొరుపునూరి శ్రీనివాస్‌గౌడ్ తన ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు అతడి నివాసంపై ఆదివారం దాడి చేసి వివిధ కంపెనీలకు చెందిన 79 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఎల్బీనగర్ భరత్‌నగర్ కాలనీలోని కిన్నెర నర్సింహ ఇంటిపై పోలీసులు దాడి చేసి 80 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే కాలనీలోని యాదయ్య ఇంటిపై దాడి చేసి 84 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురినీ అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బెల్ట్ షాపుపై దాడి

చైతన్యపురి: కొత్తపేట రాజీవ్‌గాంధీనగర్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు ఆదివారం సాయంత్రం కాలనీలోని బెల్ట్ షాపుపై దాడి చేసినట్టు ఇన్‌స్పెక్టర్ నాగార్జున తెలిపారు. మద్యం విక్రయిస్తున్న కత్రావత్ జ్యోతి (35), రమావత్ బుజ్జి (45)లను అరెస్ట్ చేసి వారి నుంచి 43 బీరుబాటిళ్లు, 18 క్వార్టర్ బాటిళ్లు, 90 ఎంఎల్ బాటిళ్లు 15 స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

కిరాణా దుకాణాల్లో ..

హస్తినాపురం: కిరాణా షాపుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ దేప జలేంధర్‌రెడ్డి కథనం ప్రకారం ... సాహెబ్‌నగర్ బ్యాంకు కాలనీలో, శ్రీనివాస కాలనీ సాహెబ్‌నగర్‌లో కిరాణా షాపుల్లో మద్యం విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఆ రెండు షాపులపై ఆదివారం సాయంత్రం దాడి చేశారు. శ్రీనివాస కాలనీకి చెందిన చిలుముల రాజు (32), సాహెబ్‌నగర్ బ్యాంకుకాలనీకి చెందిన నిర్సనమెట్ల అరవింద్ (21)ను అరెస్టు చేశారు. అలాగే, తుర్కయంజాల్ కమ్మగూడ ఇందిరమ్మ కాలనీలో కొర్ర పద్మ (29) షాపుపై కూడా దాడి చేశారు. నిందితుల నుంచి 410 విస్కీసీసాలు, 15 బీర్‌సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ జలేంధర్‌రెడ్డి తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపిస్తున్న చైతన్యపురి పోలీసులు